# ఆక్సిజన్‌ను పెంచడంలో చెట్ల ప్రాముఖ్యత ఎంతో కీలకం

- ఎంపీ సంతోష్ స్ఫూర్తితో ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి
- పిలుపునిచ్చిన రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్
- రాచకొండ కమిషనరేట్‌లో మెగా ప్లాంటేషన్ డ్రైవ్



మొక్కలు నాటుతున్న సీపీ డీఎస్ చౌహాన్

ప్రభన్యూస్, హైదరాబాద్ : గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో భాగంగా, రాచకొండ పోలీసులు రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఎలైట్, న్యూలాండ్ ల్యాబ్స్‌తో కలిసి శనివారం మేడిపల్లిలోని రాచకొండ కమిషనరేట్ స్థలంలో మూడు వేల మొక్కలతో మెగా ప్లాంటేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ పాల్గొన్నారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ప్లాంటేషన్ డ్రైవ్‌ను ప్రశంసించారు. పర్యావరణంలోని ఆక్సిజన్ స్థాయిలను పునరుద్ధరించడంలో చెట్ల ప్రాముఖ్యతను వివరించారు. గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమానికి ముఖ్యమంత్రి హరితహారం కార్యక్రమం ప్రేరణ అని అన్నారు. ఎంపీ సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ స్ఫూర్తి అన్నారు. అటవీ విస్తీర్ణాన్ని పెంచడంలో ఎంతో ప్రాధాన్యం కలిగి ఉందని కమిషనర్ తెలిపారు. అటవీ విస్తీర్ణం పెంపులో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని పేర్కొన్నారు. చెట్లను నాటడం యొక్క ప్రాముఖ్యతతో పాటు పర్యావరణంపై దాని ప్రభావం గురించి ప్రజలకు ఖచ్చితంగా ప్రచారం చేసి, అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. అనంతరం న్యూలాండ్ ల్యాబ్స్ హెడ్ ఆర్హెడ్ హేమచంద్ర మాట్లాడుతూ.. ఈ మెగా ప్రాజెక్ట్‌తో తమ సంస్థ భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. న్యూలాండ్ ల్యాబ్స్ ఉద్యోగులు , అరోరా కళాశాల విద్యార్థులు సహా 200 మంది వాలంటీర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని చెప్పారు. ఈ ప్లాంటేషన్ ప్రాజెక్ట్ అమలు భాగస్వామిగా ఉన్న రోటరీ క్లబ్ వాటాదారులను ఏకతాటిపైకి తీసుకురావడంలో కీలకపాత్ర పోషించిందన్నారు. ఈ కార్యక్రమంలో రాచకొండ జాయింట్ సీపీ సత్యనారాయణ రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఎలైట్ ఫారెస్ట్రేషన్ ప్రాజెక్ట్ చైర్మన్ . హిమాన్షు గుప్తా అధ్యక్షుడు. రోహిత్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఎస్ చౌహాన్

# రాచకొండ కమిషనరేట్‌లో మెగా ప్లాంటేషన్



**మొక్కలు నాటుతున్న పోలీసు అధికారులు**

**మేడిపల్లి:** గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో భాగంగా రాచకొండ పోలీసులు రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఎలైట్, న్యూలాండ్ ల్యాబ్స్ ఆధ్వర్యంలో శనివారం మేడిపల్లి గ్రామం రాచకొండ కమిషనరేట్ స్థలంలో మూడు వేల మొక్కలతో మెగా ప్లాంటేషన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కమిషనర్ ఆఫ్ పోలీస్ డీఎస్ చౌహాన్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ.. పర్యావరణంలో ఆక్సిజన్ స్థాయి పెంచడంలో మొక్కల ప్రాముఖ్యత గురించి వివరించారు. గ్రీన్ ఇండియా చాలెంజ్ కార్యక్రమానికి హరితహారం కార్యక్రమం ప్రేరణ అని ఆయన అన్నారు. ఎంపీ సంతోష్‌కుమార్ గ్రీన్ ఇండియా చాలెంజ్‌తో తెలంగాణలో అటవీ విస్తీర్ణం, పచ్చదనం పెంచినట్లు తెలిపారు. అటవీ విస్తీర్ణం పెంపులో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందన్నారు. కార్యక్రమంలో ఎలైట్, న్యూలాండ్ ల్యాబ్స్ ఉద్యోగులు, అరోరా కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆక్సిజన్ స్థాయిలను పెంచడంలో చెట్లు కీలకం

**పీర్జాదిగూడ, మార్చి 25 (ఆంధ్రజ్యోతి):** ఆక్సిజన్ స్థాయిలను పెంచడంలో చెట్లు ఎంతో కీలకమని రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహాన్ పేర్కొన్నారు. గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో భాగంగా రాచకొండ పోలీసులు, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఎలైట్, న్యూలాండ్ ల్యాబ్స్‌తో కలిసి రాచకొండ కమిషనరేట్ స్థలంలో మూడు వేల మొక్కలతో మెగా ప్లాంటేషన్ నిర్వహించారు. సీపీ డీఎస్ చౌహాన్ మాట్లాడుతూ రాచకొండ పోలీస్ కమిషనరేట్ కార్యాలయం భవన నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.70 కోట్లకుపైగా నిధులు కేటాయించిందని, టెండరు ప్రక్రియ పూర్తి కాగానే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఆక్సిజన్ స్థాయిలను పునరుద్ధరించడంలో చెట్ల ప్రాముఖ్యతను సీపీ వివరించారు. గ్రీన్ ఇండియా చాలెంజ్ కార్యక్రమానికి సీఎం హరితహారం కార్యక్రమం ప్రేరణ అని అన్నారు. న్యూలాండ్ ల్యాబ్స్ హెచ్ఆర్ హెడ్ పి.హేమచంద్ర మాట్లాడారు.కార్యక్రమంలో న్యూలాండ్ ల్యాబ్స్ ఉద్యోగులు, అరోరా కళాశాల విద్యార్థులు సహా 200 మంది వలంటీర్లు పాల్గొన్నారు.



మొక్కలకు నీళ్లు పోస్తున్న రాచకొండ సీపీ చౌహాన్



## మొక్కలతోనే ప్రాణ వాయువు

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి మేడిపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న రాచకొండ పోలీస్ కమిషనరేట్ కార్యాలయ ఆవరణలో గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. పోలీసులు, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఎలైట్, న్యూలాండ్ ల్యాబ్స్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ ప్రారంభించి జాయింట్ పోలీస్ కమిషనర్ ఇ.సత్యనారాయణ, డీసీపీ డి.జానకిలతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో న్యూలాండ్ ల్యాబ్స్ హెచ్‌ఆర్ హెడ్ పి.హేమచంద్ర, రోటరీ క్లబ్ ఆఫ్ ప్రాజెక్ట్ చైర్మన్ హిమాన్షు, అధ్యక్షుడు రోహిత్ అగర్వాల్, అరోరా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

-పీర్జాదిగూడ, మార్చి 25

## గ్రీన్ ఇండియాఛాలెంజ్..

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : డిఎస్ చౌహాన్

### రాచకొండ కమిషనరేట్‌లో మెగా ప్లాంటేషన్ డ్రైవ్

**మనతెలంగాణ**/హైదరాబాద్ : పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యేలా  చైతన్యం కల్పించాలని రాచకొండ పోలీస్ కమీషనర్ డిఎస్ చౌహాన్ అన్నారు. శనివారం గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా, రాచకొండ పోలీసులు, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఎలైట్, న్యూలాండ్ ల్యాబ్స్‌తో కలిసి మేడిపల్లిలోని రాచకొండ కమిషనరేట్ భూమిలో 3వేల మొక్కలతో మెగా ప్లాంటేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్ చౌహా న్ మాట్లాడుతూ పెద్ద ఎత్తున్న మొక్కలను నాటడంతోనే పర్యావరణంలోని ఆక్సిజన్ స్థాయిలను పునరుద్ధరించడం సాధ్యమవుతుందన్నారు. తెలంగాణకు హరితహారం ప్రేరణతో గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌ను ఎంపి సంతోష్‌కుమార్ ప్రారంభించడం అభినందనీయమన్నారు. రాష్ట్రం లో అట వీ విస్తీర్ణాన్ని పెంచడంలో గ్రీన్ ఇండియా ఛాలెంజ్  చొరవతో ఉందనానరు. అటవీ విస్తీర్ణం పెంపులో తెలంగాణ అగ్రస్థానంలో ఉందన్నారు. మొక్కలను నాటి సంరక్షించేలా ప్రజల్లో చైతన్యం కల్పించాలని కోరారు. న్యూలాండ్ ల్యాబ్స్ హెచ్‌ఆర్ హెడ్ హేమచంద్ర మాట్లాడుతూ.. ఈ మెగా ప్రాజెక్ట్‌తో తమ సంస్థ భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో రాచకొండ పోలీసులు, రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఎలైట్  ప్రాజెక్ట్ చైర్మన్ హిమాన్షుగుప్తా, అధ్యక్షుడు రోహిత్ అగర్వాల్, న్యూలాండ్ ల్యాబ్స్ ఉద్యోగులు, అరోరా కళాశాల విద్యార్థులతో పాటు 200 మంది వలంటీర్లు  పాల్గొన్నారు.

